అంత్యక్రియలు (గుసుల్) నిర్వహించి, మనుషులు జనాజాను భుజాలపై మోసినప్పుడు, అది ధర్మబద్ధంగా ఉంటే, ఇలా అంటుంది: "నన్ను ముందుకు తీసుకెళ్లండి

అబూ సయీద్ అల్ ఖుద్రీ రదియల్లాహు అన్హు ఉల్లేఖన, రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: అంత్యక్రియలు (గుసుల్) నిర్వహించి, మనుషులు జనాజాను భుజాలపై మోసినప్పుడు, అది ధర్మబద్ధంగా ఉంటే, ఇలా అంటుంది: "నన్ను ముందుకు తీసుకెళ్లండి",
కానీ అది ధర్మబద్ధంగా లేకపోతే, ఇలా అంటుంది: "ఎంత దుఃఖం! వారు నన్ను ఎక్కడికి తీసుకెళ్తున్నారు?" మనిషి తప్ప మిగతా ప్రాణులన్నీ దాని మాటలు వింటాయి మరియు ఒకవేళ మనిషి దానిని వినగలిగితే, అతడు స్పృహ తప్పి పడిపోతాడు. [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు: "మరణించిన వ్యక్తిని జనాజా మీద పెట్టి, ప్రజలు భుజాలపై మోసుకుంటూ తీసుకెళ్తున్నప్పుడు — ఒకవేళ ఆ వ్యక్తి సజ్జనుడైతే, తన ముందున్న ఆనందకరమైన దాన్ని చూడటం వలన, మృతదేహం ఇలా అంటుంది: "నన్ను ముందుకు తీసుకెళ్లండి!" ఒకవేళ ఆ వ్యక్తి దుష్టుడైతే, ఎదురుగా ఉన్న శిక్షను చూసి, భయంకరమైన స్వరంతో ఇలా అరుస్తుంది: "అయ్యో! నన్ను ఎక్కడికి తీసుకెళ్తున్నారు!" ప్రతి జీవి దాని స్వరాన్ని వింటుంది - మనిషి తప్ప. ఒకవేళ మానవుడు ఆ స్వరం వింటే, దాని తీవ్రత వలన అతను మూర్ఛపోతాడు.

http://www.sunnah.global/hadeeth/te/show/3554